# పుస్తక సమీక్ష

## తెలంగాణ 'కథా కచ్చీరు'



స్థానికత ఒక బలమైన ధోరణిగా స్థిరపడిన ఈ మూడు దశాబ్దాల కాలంలో.. తెలంగాణ కథ ఎన్నో మలుపులు తిరిగింది. పాతికేళ్లుగా తెలంగాణ కథ అనూహ్యమైన దూరాలకు ప్రయాణించింది. వస్తు వైవిధ్యంతోపాటు, రూప శ్రద్ధనూ పెంచుకుంది. శ్రీధర్ ఈ సంపుటిలో ఉదాహరణగా చూపించిన ప్రతి కథా.. ఇదే విషయాన్ని ఒకటికి పదిసార్లు రుజువు చేస్తుంది. డిజిటల్ పత్రిక 'సారంగ'లో 'కథా కచ్చీరు' శీర్షికన వచ్చిన ఈ వ్యాసాలు ఒక పుస్తకంగా వెలువరించారు. ఇందులోని వ్యాసాలు ఎందరో పాత, కొత్త రచయితల్ని చర్చలోకి తీసుకువచ్చాయి. 'తెలంగాణ కథలో వస్తువు తప్ప శైలీ, శిల్పం ఉండవు' అనే విమర్శ ఉంది. ఆ విమర్శ మీద శ్రీధర్ దృష్టి పెట్టాడు. కథా కచ్చీరులో ఉన్న 72 వ్యాసాల్లో ప్రతి వ్యాసం.. కథన శిల్పాన్ని విడమరిచి చెప్పే ప్రయత్నమే! ఈ వ్యాసాలు పాఠకుల్ని కాలం వెంట పరుగెత్తిస్తాయి. తెలంగాణ చరిత్రలో అనేక దశల మీదుగా వర్తమానంలోకి నడిపిస్తాయి. విమర్శకుడు డాక్టర్ వెల్దండి శ్రీధర్ కథకుడు కావడం వల్ల కథావస్తువు మీదే కాకుండా, రూపం మీద కూడా దృష్టి పెట్టాడు. కాబట్టి, ఈ విశ్లేషణ సమకాలీన కథా విమర్శకులకూ, పరిశోధకులకూ ఒక కరదీపిక. ఆయా జిల్లాల యాసను పట్టుకోవాలన్న రచయితల తపనలోంచి జిల్లాల వారీగా కాథా చరిత్రల మీద కూడా పరిశోధకులు పని చేస్తున్నారు. అయితే, వీటన్నిటినీ ఏకతాటి మీదికి తీసుకురావడం తెలంగాణ కథాశిల్పం మీద కొన్ని మౌలికమైన ప్రతిపాదనలు చేస్తేనే సాధ్యం. శ్రీధర్ ఈ కచ్చీరులో సాధించిన విజయం అదే!

### కథా కచ్చీరు

**రచయిత:** డాక్టర్ వెల్దండి శ్రీధర్
**ప్రచురణ:** మానేరు రచయితల సంఘం
**పేజీలు:** 345
**ధర:** 400
**ప్రతులకు:** నవోదయ బుక్ హౌస్,
అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలు

## బుక్ షెల్ఫ్

### మడకెద్దులు

రచన:
పి. బాలసుబ్రమణ్యం
**పేజీలు:** 141
**ధర:** రూ. 150
ప్రచురణ:
చరిత ప్రచురణలు
ప్రతులకు:
**ఫోన్:** 98492 24162



### పాత్రికేయ రంగంలో నా అనుభవాలు



**రచన:** దాసరి ఆళ్వార్ స్వామి
**పేజీలు:** 352
**ధర:** రూ. 450
**ప్రచురణ:** వనజా గ్రాఫిక్స్
**ప్రతులకు:**
**ఫోన్:** 93938 18199

### ఎరుపు (అసి కవితలు)



**రచన:** సింగంపల్లి అశోక్ కుమార్
**పేజీలు:** 87,
**ధర:** రూ. 90
**ప్రచురణ:** ఆలోచన పబ్లికేషన్స్
**ప్రతులకు:**
**ఫోన్:** 92462 77375

## ఘనం.. పీవీ వనం

### జయమునిచ్చే జమ్మి



జమ్మిచెట్టుని 'శమీ వృక్షం' అని కూడా పిలుస్తారు. వైష్ణవ సంప్రదాయాలలో దీనిని 'ఆరణి' అని అంటారు. మహాభారతంలోని విరాట పర్వంలో పాండవులు జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను భద్రపరుస్తారు. అజ్ఞాతవాసం పూర్తయిన తర్వాత విజయ దశమినాడు ఆ అస్త్రశస్త్రాలకు పూజలు చేసిన తర్వాత ధరిస్తారు. అందుకే దసరా పండుగ నాడు ఆయుధ పూజ, శమీ పూజ సంప్రదాయాలను హిందువులు పాటిస్తున్నారు. జమ్మిచెట్టు జయాన్ని ఇస్తుందని నమ్ముతారు. హిందువుల ఇళ్లలో ఉదయం ఆయుధ పూజ, సాయంత్రం జమ్మి పూజ చేస్తారు. జమ్మి చెట్టుకు ప్రదక్షిణ, పూజలు చేసిన తర్వాత ఆ చెట్టు ఆకుల్ని పెద్దలకు ఇచ్చి ఆశీర్వచనం పొందుతారు. ఈ ఆకుల్ని 'బంగారం' అంటూ పది మందికి పంచిపెడతారు. జమ్మి చెట్టుని 'నవగ్రహాల వృక్షం'గా పరిగణించేప్పుడు మాత్రం శనీశ్వరునికి ప్రతీకగా భావిస్తారు. వినాయకుని పూజలో ఈ జమ్మి ఆకు కూడా ఉంటుంది.

**'శమీ శమయతే పాపం..**
**శమీ శత్రు వినాశనీ**
**అర్జునస్య ధనుర్ధారీ..**
**రామస్య ప్రియదర్శినీ'**

అన్న శ్లోకాన్ని చెట్టు చుట్టూ తిరుగుతూ చదివి నమస్కారం చేసుకుంటారు.

జమ్మి పూలు మొగ్గ దశలో పసుపు రంగులో ఉంటాయి. విరబూసే సమయానికి గులాబీ రంగులోకి మారతాయి. ఈ పువ్వు సన్నగా, పొడవుగా, త్రిభుజాకారంలో ఉంటుంది. జమ్మి అత్యల్ప వర్షపాతం ఉన్న ప్రాంతాల్లో కూడా పెరుగుతుంది. ఈ చెట్టు వేళ్లు భూమి లోపలికి చొచ్చుకొని, నీటిని గ్రహిస్తాయి. ఈ చెట్టు మధ్యస్థంగా పెరుగుతుంది. జమ్మి ఆకులు చింత ఆకుల్లా కనిపిస్తాయి. కానీ, పరిమాణంలో అంతకన్నా చిన్నగా ఉంటాయి. జమ్మి చెట్టు ఇంట్లో నాటుకుంటే ఇల్లు ప్రశాంతంగా ఉంటుందని నమ్మకం. కొమ్మను అంటుకట్టి, విత్తనాలనునాటి ఈ చెట్లు పెంచుకోవచ్చు. జమ్మిచెట్టు జయాలను ఇచ్చేదే కాకుండా సర్వరోగ నివారిణి కూడా. ఆయుర్వేద ఔషధాల తయారీలో జమ్మి ఆకు, పూలు, విత్తనాలు, బెరడు ఉపయోగపడతాయి. విరేచనాలను కట్టడి చేయడానికి ఈ ఆకులను మజ్జిగతో కలిపి తీసుకుంటారు. జమ్మి కాయల్లో అనేక పోషకాలుంటాయి. జమ్మి కాయలతో కూరలు కూడా వండుకుంటారు. ఎడారి ప్రాంత వాసులు జమ్మి కాయలు ఎండబెట్టి, వరుగులు చేసుకొని సంవత్సరమంతా వంటల్లో వాడుకుంటారు.

**- ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, పీవీ కూతురు**

(...13వ పేజీ తరువాయి)

**అది ఎవరు?**

### సమాధానం

పోలీసు రిపోర్టులో పూజ ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం.. శశాంక్ రైఫిల్‌తో కాల్చుకొని చనిపోయాడు. అయితే, నిజానికి పొడుగ్గా ఉండే ఆర్మీ రైఫిల్‌తో ఎవరూ తమకు తాము కణితిలో కాల్చుకోవడం సాధ్యంకాదు. అంటే, పూజ అబద్ధం చెప్పిందని అర్థమయ్యింది. పైగా మేడ మీదినుంచి పరుగెత్తుకొచ్చిన శశాంక్ తండ్రి గదిలోకి డైరెక్టుగా వెళ్లడంటే, శశాంక్‌ను రైఫిల్‌తో కాల్చేసిన పూజ.. బయటికి వచ్చి స్పృహకోల్పోయినట్టు నాటకమాడినట్టు లెక్క. శశాంక్ కొలీగ్ ప్రియతమ్‌తో అక్రమ సంబంధం పెట్టుకొన్న పూజ గర్భవతి అయ్యింది. ఆ విషయం తెలుసుకొన్న శశాంక్ దానిపైనే ప్రశ్నించాడు. దాంతో ప్రియతమ్ ఇచ్చిన సలహాతో పూజానే శశాంక్‌ను చంపేసింది. ప్రియతమ్ కూడా డిపార్ట్‌మెంట్‌లోనే పనిచేస్తుండటంతో.. విషయం బయటికి పొక్కకుండా పోస్ట్‌మార్టమ్, ఫోరెన్సిక్ ఇలా అందర్నీ మేనేజ్ చేశాడు. అయితే, చివరికి ఇద్దరూ రుద్రకు ఇలా దొరికిపోయారు.